క్లుప్తంగా

డ్రైవర్‌పై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి



రవాణా కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న పాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఇటీవల కావలిలో విజయవాడ ఆటోనగర్ డిపో ఆర్టీసీ డ్రైవర్ బీఆర్ సింగ్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ప్రజా రవాణా కమిషనర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావుకు విజయవాడలోని ఆయన కార్యాలయంలో ఏపీ పీటీడీ బహుజన ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ పాలు వినతిపత్రం అందజేశారు. ఆ వివరాలను ఏలూరులో పత్రికలకు విడుదల చేశారు. దుండగులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారని, వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని, కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రస్తుతం పరారీలో ఉన్న ప్రధాన నిందితుడినీ తక్షణమే అరెస్ట్ చేసి ఆర్టీసీ ఉద్యోగుల్లో ధైర్యం నింపాలని పేర్కొన్నారు.

అసోసియేషన్ మరింత బలపడాలి

ఏలూరు రూరల్: వాకర్స్ అసోసియేషన్ మరింత బలపడాలని ఏలూరు అల్లూరి సీతారామ రాజు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తుంపాల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఏఎస్ఆర్ స్టేడియంలో వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు అల్వాల్‌దాస్ 94వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. వాకర్స్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నడవాలి, నడిపించాలి అనే నినాదంతో అల్వాల్‌దాస్ ప్రతిఒక్కరిలో స్ఫూర్తి నింపారని వాకర్స్ రీజినల్ కౌన్సిలర్ ఎస్ఎం అక్బర్ అన్నారు. వాకింగ్ అంశంపై విదేశీయులను సైతం చైతన్యపరిచిన ఘనత అల్వాల్‌దాస్‌కు దక్కిందని రవిదర్బార్ బత్తి అధినేత జగదీష్ కొనియాడారు. అల్వాల్‌దాస్ కృషి కారణంగా వాకర్స్ సేవాభావాన్ని నలుదిశలా చాటారని జల్ల వీరభద్రరావు గుర్తుచేశారు. పలువురు సభ్యులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతల సహాయం అభినందనీయం

దెందులూరు: విద్యాభివృద్ధికి దాతలు సహాయం అభినందనీయమని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అన్నారు. డాక్టర్ కాటి గంగరాజు జ్ఞాపకార్థం వారి కుమారులు గోకరాజు మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కాటి రమణరాజు సమకూర్చిన 50 మంది విద్యార్థులకు హాట్ క్యారియర్లు, పేద వృద్ధులకు దుప్పట్లను కొవ్వలి పాఠశాలలో పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, పాఠశాల హెచ్ఎం దాసు, కాటి అర్జున్, కాటి మురళీ పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు మాట్లాడుతూ దాత, వైద్యుడు కాటి రమణరాజు దశాబ్దాలుగా కొవ్వలిలో వైద్యసేవలందిచడంతోపాటు, విద్యార్థులకు, వృద్ధులకు ఆర్థికంగా సేవలందించడం స్ఫూర్తిదాయకమన్నారు.

పటేల్ ఆశయ సాధనకు కృషి చేయాలి

డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్



ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాస విశ్వనాథ్

ఏలూరు(మెట్రో): భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో పటేల్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ డీఎల్‌పీఓలు, విస్తరణ అధికారులు, డీపీఓ కార్యాలయం సిబ్బందితో ఐక్యతపై ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. డీఎల్‌పీఓ చంద్రశేఖర్, రజ ఉల్లాహ్, విస్తరణ అధికారులు సుందరి, సరళకుమారి, సంషుద్దీన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ఒక్కటి చేశారు

ఏలూరు రూరల్: స్వాతంత్ర యోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో దేశం సమైక్యంగా ఉందని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పటేల్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. పటేల్ ముందుచూపు, సాహస నిర్ణయాల వల్లే దేశంలో అన్ని సంస్థానాలూ ఒక్కటయ్యాయని ఎంపీపీ చెప్పారు. తొలుత ఎంపీడీఓ బి.ప్రణవి, ఏఓ వై.సుజాత, ఎంఎన్ఆర్‌ఈజీఎస్ ఏపీఓ కిషోర్, సిబ్బంది పటేల్ చిత్రపటం వద్ద పూలుచల్లి నివాళులర్పించారు.



పటేల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు



ఐక్యతా ర్యాలీ నిర్వహిస్తున్న సీఆర్ఆర్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు

సువిశాల భారతావని పటేల్ కృషే

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): బ్రిటీష్ ప్రభుత్వం స్వాతంత్ర్యం ప్రకటించిన దేశంలోని 562 సంస్థానాలను భారతదేశపు తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందుచూపుతో విలీనం చేసి సువిశాల భారతావనిని ఆవిష్కరించారని సీఆర్ఆర్ అటానమస్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కేఏస్ విష్ణుమోహన్ తెలిపారు. మంగళవారం స్థానిక సీఆర్ఆర్ కళాశాల ఎన్‌సీసీ విభాగాధిపతి లెఫ్టినెంట్ ఎం నవీన్ కుమార్, 19 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కేఏ రామరాజు మాట్లాడుతూ పటేల్ సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో కళాశాల క్యూసీ కన్వీనర్ జి.రాము, వీఏఎన్ సతీష్, జి.శ్రీధర్, వి.స్వరూప్, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉక్కు మనిషి పటేల్

ఏలూరు టౌన్: దేశ సమైక్యతకు విశేష కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ డీ. మేరీప్రశాంతి అన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకుని ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. పటేల్ జీవితం నేటి తరం యువతకు ఎంతో ఆదర్శమన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది విద్యార్థులతో దేశ సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో విజేతలకు ఎస్పీ బహుమతులు అందజేశారు. రాష్ట్రీయ ఏక్తా దివాస్ నినాదంతో నగరంలో ప్రదర్శన నిర్వహించారు. ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. ఏఎస్పీ ఎం జేవీభాస్కరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ శేఖర్, ఏఆర్ డీఎస్పీ కృష్ణంరాజు, నగర సీఐలు ఎస్.రాజశేఖర్, పీ.చంద్రశేఖర్, కోమాకుల శివాజీ, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు ఆర్.నాగేశ్వరరావు, ఎస్సైలు, పోలీసులు, హోంగార్డులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫైర్‌స్టేషన్ సెంటరులో మానవహారం

డిసెంబర్‌లోగా పనులు పూర్తి చేయాలి



పనులపై సమీక్షిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

ఏలూరు(మెట్రో): జెడ్పీ నిధులతో దెందులూరు నియోజకవర్గంలో చేపట్టిన పనులను డిసెంబర్‌లోగా పూర్తిచేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక జెడ్పీ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ద్వారా దెందులూరు నియోజకవర్గంలో చేపట్టిన పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో రూ.36.66 కోట్లతో చేపట్టిన 12 పనులను సత్వరమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. జిల్లా పరిషత్ నిధులతో దెందులూరు నియోజకవర్గంలో చేపట్టిన పనులను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ పర్యవేక్షక ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు డివిజనల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

మజ్జి కాంతారావుకు అవార్డు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): చిత్రకళ రంగంలో విశేష కృషి చేసిన నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు మజ్జి సూర్యకాంతారావుకు మెగా పోర్ట్రెట్ పెయింటింగ్ వరల్డ్ రికార్డ్ అవార్డును బహూకరించారు. ఈ నెల 29న ఒంగోలులోని బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో ఒంగోలుకు చెందిన సృష్టి ఆర్ట్ అకాడమీ, కళా యువజన సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ట్ ఎగ్జిబిషన్ సందర్భంగా కాంతారావుకు ఈ అవార్డును ప్రదానం చేశారు. కాంతారావుకు ఈ అవార్డు ప్రదానం చేయడంపై నగరానికి చెందిన ఏలూరు ఆర్ట్ సొసైటీ, హిందూ యుజవన సంఘం, హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం తదితర సంఘాల ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ఏలూరు పరిసర ప్రాంతాల్లో చిత్రకళ వ్యాప్తికి నిరంతరం కృషి చేస్తున్న ఏలూరు ఆర్ట్ సొసైటీకి ఆర్ట్ గెలాక్సీ అవార్డును అందజేసింది.



కాంతారావుకు అవార్డు అందిస్తున్న సంస్థల ప్రతినిధులు

చట్టాల మార్పుతో కార్మికవర్గానికి అన్యాయం

ఏలూరు (టూటౌన్): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చట్టాలను మార్పుచేస్తూ కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తోందని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు విమర్శించారు. ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక పంపుల చెరువు వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఏఐటీయూసీ పతాకాన్ని, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రాధ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్, ఎలక్ట్రికల్ ఏఈలు మొక్కలు నాటారు. యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



పంపుల చెరువు వద్ద మాట్లాడుతున్న కార్మిక నాయకులు

- స్థానిక మెయిన్ బజార్లో జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం ఆధ్వర్యంలో, వైఎంహెచ్ఏ సెంటర్లో ఏలూరు పట్టణ టుబాకో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సీపీఐ నాయకులు అత్తులూరి సర్వేశ్వర రావు స్మారక స్థూపానికి జోగి నాగేశ్వరరావు పుష్పమాల వేసి నివాళులర్పించారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు, ఏలూరు జట్లు,లాగుడు బండ్ల కార్మిక సంఘం అధ్యక్షుడు పుప్పాల కన్నబాబు, నాయకులు రెడ్డి శ్రీనివాస డాంగే మాట్లాడారు.
- కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాపై ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. స్థానిక నగరపాలక సంస్థ వద్ద ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం నిర్వహించారు.

ఆశ్రం వద్ద..

ఏలూరు రూరల్: మాల్కాపురం ఆశ్రం ఆసుపత్రి వద్ద ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు కె.కృష్ణమాచార్యులు, సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య మాట్లాడారు.

దళిత సేన పోస్టర్ విడుదల

ఏలూరు (టూటౌన్): దళితసేన ఆధ్వర్యంలో నవంబరు 20న నిర్వహించే ధర్నా వాల్ పోస్టర్‌ను మంగళవారం స్థానిక ఆర్‌ఆర్‌పేటలోని సంఘ కార్యాలయంలో నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ మాట్లాడుతూ దళిత వెనుకబడిన వర్గాల రైతులకు పంచాయతీ తీర్మానం అవసరం లేకుండా అసైన్డ్ కమిటీ సూచన ద్వారా సాగు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. లిడ్ క్యాప్‌ను పరిరక్షించాలని, డప్పు కళాకారులు, చెప్పులు కుట్టే కార్మికులు, లెదర్ వర్క్ చేసే కార్మికులు, దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పెరుగుతోన్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారి పెన్షన్లు పెంపుదల చేయాలని, అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ ఈ నెల 20న ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో పలువురు దళిత సేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దళిత సేన కార్యాలయంలో పోస్టర్ విడుదల చేసిన నాయకులు

అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి

ఏలూరు టౌన్: ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ ప్రభుత్వ పరిపాలనలో అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కరణం కుమార్ అన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ అధ్యక్షతన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. విజిలెన్స్ ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా ప్రతి ఒక్క సిబ్బంది ఉత్తమ సేవలందించాలని చెప్పారు. ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేస్తూ అవినీతికి నో చెప్పాలన్నారు. క్రమశిక్షణ, జవాబుదారీతనంతో ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలని తెలిపారు. సమాజంలో అవినీతిని నిర్మూలించే కార్యక్రమంలో నిజాయితీతో కూడిన జీవనశైలి అలవర్చుకోవాలని తెలిపారు. కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రభుత్వ ఆదేశాలను పాటించాలన్నారు. ప్రలోభాలకు లొంగిపోకుండా తమ విధులను చట్టాలకు లోబడి నిర్వర్తించాలన్నారు. అవినీతి నిర్మూలనకు ముందుగా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. కార్యక్రమంలో విజిలెన్స్ డీఎస్పీ ఎస్.వెంకటేశ్వరరావు, నగర అదనపు కమిషనర్ బాపిరాజు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎంఈ భాస్కరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ మాలతీ, పీఓ కృష్ణమూర్తి, డీఈలు, ఏఈలు, నగరపాలక సంస్థ ఉద్యోగులు ఉన్నారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	22
డీ.తిరుమల ఏలురు బీహెచ్‌ఈఎల్	22.15	34
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	39
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	32

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	06
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	12
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	13
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	24
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	22
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	16
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	33
ఏలూరు -తిరుపతి	16.00	4830	28

ప్రశాంతంగా సాక్షి స్పెల్ బీ పరీక్ష



సాక్షి స్పెల్ బీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): సాక్షి ఆధ్వర్యంలో ఏలూరు నగరంలోని డాక్టర్ కేకేఆర్ గౌతమ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో స్పెల్ బీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగింది. మొత్తం 56 మంది విద్యార్థులకు 53 మంది హాజరయ్యారు. ఈ పరీక్షకు పీపీఏ నాయుడు ఇన్విజిలేటర్‌గా వ్యవహరించారు.

రేషన్ డీలర్లు మరింత మెరుగైన సేవలందించాలి

దెందులూరు: రేషన్ డీలర్లు, వ్యాన్ ఆపరేటర్లు సమన్వయం, ప్రణాళికతో నిత్యావసర సరుకుల పంపిణీలో విమర్శలకు తావివ్వకుండా మెరుగైన సేవలందించాలని తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య అన్నారు. మంగళవారం మండల సివిల్ సప్లయ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణస్వామి అధ్యక్షతన మండల రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు.

లోక్ అదాలత్‌తో సత్వరం కేసుల పరిష్కారం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మేరీ గ్రేస్ కుమారి

పెదవేగి : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా ప్రయోజిత సేవల శాశ్వత లోక్ అదాలత్ చైర్పర్సన్ ఏ.మేరీ గ్రేస్ కుమారి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మంగళవారం పెదవేగి మండలం పినకడిమిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఎ.మేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ కక్షిదారులకు సత్వర కేసుల పరిష్కారం నిమిత్తం, ఉచిత న్యాయ సహాయం అందించటం, చట్టాలపైన అవగాహన కల్పించడం కోసం లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం రూపొందించారని చెప్పారు. ఈ చట్టంలో భాగంగా శాశ్వత లోక్ అదాలత్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ శాశ్వత లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పులకు అప్పీలు ఉండదని, ఎటువంటి రుసుమును చెల్లించాల్సిన అవసరం లేదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పలగాని సునీత, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, వలంటీర్లు పాల్గొన్నారు.

బాలికలు చదువులో రాణించాలి



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతున్న డీఈఓ శ్యామ్ సుందర్

పెదపాడు : బాలికలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లాలని ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్ సుందర్ తెలిపారు. పెదపాడు మండలంలోని కలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠవాల ప్లస్ పాఠశాలలో స్థానికులు పామిరెడ్డి సూరారెడ్డి విద్యార్థులకు అందించిన యూనిఫాంను మంగళవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పామిరెడ్డి సూరారెడ్డి దాతృత్వాన్ని కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడు కే భీమయ్య, సమగ్ర శిక్షా సీఎంఓ రవీంద్ర, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ జీ రాధాకృష్ణ పాల్గొన్నారు.